క్లుప్తంగా

'ప్రజా సమస్యలు పట్టవా'

జనగామ: పట్టణంలోని 30 వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గోపి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పాలకులు సైతం పరిపాలనను గాలికి వదిలేశారన్నారు. ప్రతీ వార్డులో డ్రెయినేజీలు నిండి కంపుకొడుతున్నాయన్నారు. ముఖ్యంగా డ్రెయినేజీ స్లాబులపై ఓవర్‌లోడ్ ప్రయాణాలతో సీసీలు పగిలి పోతున్నాయని తెలిపారు.

ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



బచ్చన్నపేట: రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వంచ వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు పూర్తి స్థాయి మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా అల్వాల ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా గార్లపాటి మహిపాల్‌రెడ్డి, జంగిటి రాజు, బాల్నె రమేష్, ఈర్ల శివ రాములు, పరిదె సత్తయ్య, ప్రచార కార్యదర్శిగా జంగిలి స్వామి, కోశాధికారిగా దేవరకొండ రమేష్, కార్యదర్శుగా అరుకల శ్రీనివాస్, నూకల భూపాల్‌రెడ్డి, చెంద్రమౌళి, కనుకయ్య, కిష్టయ్య, నర్సిరెడ్డి, శ్రీనివాస్, రాజు, కుమార స్వామి, సహాయ కార్యదర్శులుగా స్వామి, రాజురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహులు, శ్రీనివాస్, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. రాష్ట్ర కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, నాయకులు చెరుకూరి శ్రీనివాస్, మహాత్మాచారి, రాజయ్య, అయిలయ్య, కృష్ణ, ప్రవీణ్, రాంరెడ్డి, రాజేష్‌ఖన్నా, ఎల్లారెడ్డి, అశోక్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ



స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని నమిలిగొండలో ముదిరాజ్ మత్స్యపారిశ్రామిక సహకార సొసైటీ ఆధ్వర్యంలో రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు కోల సమ్మయ్య, చిక్కుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య, జిల్లా కార్యదర్శి బూర్ల శంకర్ హాజరుకాగా వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య శాస్త్రోయుక్తంగా భూమిపూజ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ నీల రాజు, సర్పంచ్ ద్యేగల ఉప్పలస్వామి, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, ఉపసర్పంచ్ రామచంద్రం, గ్రామ మత్స్యసొసైటీ ఉపాధ్యక్షుడు గుండె సంపత్, టీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు హరికృష్ణ, అశోక్, సరోజన, గిరి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చిల్పూర్: మండలంలోని చిన్నపెండ్యాలలో శుక్రవారం కడియం యువసేన ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో యాదగిరి, సమ్మ య్య, సంపత్, దామోదర్, రాజ్‌కుమార్, విజయ్, తాళ్లపల్లి క్రాంతికుమార్, సోమన్న, వెంకటేష్ పాల్గొన్నారు.

హైపవర్ టవర్ పైనుంచి జారిపడి కూలీ మృతి

పాలకుర్తి టౌన్: హైపవర్ టవర్ పై నుంచి ప్రమాదావశాత్తు జారిపడి పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన కూలీ మసూర్ అలీ(25) మృతి చెందాడు. . మండలంలోని కొండాపుం శివారులో శుక్రవారం నిర్మిస్తున్న 765 బై 400 కేవీ హైపవర్ టవర్ పనులు చేస్తున్నారు. శుక్రవారం భోజన సమయానికి కిందికి దిగుతుండగా ప్రమాదావశాత్తు 40 ఫీట్ల ఎత్తు నుంచి అలీ జారి పడ్డాడు. వెంటనే స్థానికులు, బంధవులు చికిత్స నిమిత్తం పాలకుర్తి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తుండగా మృతి చెందాడు. మృతుడి తండ్రి షకీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రెండో ఎస్సై యాకూబ్ హుస్సేన్ తెలిపారు.

సీసీ కెమెరాల చోరీ

జనగామ రూరల్: జిల్లాలోని ధర్మకంచ జెడ్పీఎస్ఎస్, జూనియర్ కళాశాలలో సీసీ కెమెరాలను శుక్రవారం దుండగులు అపహరించారు. ధర్మకంచ పాఠశాలలో 3 సీసీ కెమెరాలు, జూనియర్ కళాశాలలో రెండు కంప్యూటర్లు, సీసీ ఫుటేజ్ రికార్డు సిస్టమ్‌లు చోరీకి గురయ్యాయని పాఠశాల హెచ్ఎం స్వర్ణం ప్రకాశం, కళాశాల ఇన్‌చార్జ్ శంకర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా, పట్టణ నడిబొడ్డున ఇలాంటి ఘటనలకు భద్రతాలోపమే కారణమని, పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.

మహిళా సంఘాల ఆందోళన



ఆందోళన చేస్తున్న మహిళలతో మాట్లాడుతున్న ఎస్సై నరేష్

తరిగొప్పుల: గ్రామంలోని స్వయం సహాయక సంఘాల లావాదేవీల విషయంలో సంబంధిత సీఏలు చేసిన అవకతవకలను ప్రశ్నిస్తే అమాయకుడిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంపై మండలంలోని సోలిపూర్ మహిళా సంఘాల సభ్యులు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న స్త్రీనిధి రుణాల చెల్లింపులో సీఏలు మెడిచెర్ల లింగం, పల్లె మీనాలు అవకతవకలకు పాల్పడగా వారిని సంఘాల సభ్యులు బుధవారం ఇద్దరు సీఏలతో పాటు, సీసీని సొసైటీ గోదాంలో నిర్బంధించారు. కాగా, సీఏ పల్లె మీనా తనపై గ్రామానికి చెందిన దండెం శ్రీనివాస్ దాడి చేశాడని పోలీస్‌లకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా మండల సమాఖ్య అధ్యక్షురాలు కుటుంబసభ్యుడు మహిళా సంఘాల సభ్యులను అసభ్యపదజాలంతో దూషించాడని తెలిపారు. సభ్యులు తీసుకున్న రుణాలు, జమచేసిన డబ్బుల విషయంలో సీఏలు అవకతవకలకు పాల్పడ్డారని సభ్యులం నిలదేస్తే ఒకే వ్యక్తిపై ఫిర్యాదు చేయడం ఏమిటని వాపోయారు. సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకొని గ్రామంలో ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాగా, పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేసిన మహిళలతో ఎస్సై నరేష్ మాట్లాడి అసభ్యపదజాలంతో దూషించిన వ్యక్తిపై ఫిర్యాదు చేయవలసిందిగా సూచించడంతో ఆందోళన విరమించారు. ఇరుపక్షాల వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టనున్నట్లు ఎస్సై తెలిపారు.

'కంటి వెలుగు' ఇంటికే వెలుగు



కంటి అద్దాలను అందజేస్తున్న రమణారెడ్డి

బచ్చన్నపేట: సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'కంటి వెలుగు' ప్రతి ఇంటికి వెలుగు అని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నాగిరెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామస్తులు అందరూ కంటి పరీక్షలు చేయించుకునేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు చూడాలని అన్నారు. గ్రామ సర్పంచ్ తాతిరెడ్డి భవాని, ఎంపీటీసీ సభ్యురాలు చల్ల సక్కుభాయి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, మండల వైద్యాధికారి సిద్దార్థరెడ్డి, నాయకులు శిధర్‌రెడ్డి, వైద్యులు రమ్య, రామానుజాచారి, హబీబ్, ఏఎన్ఎం రజిత, సంపూర్ణ, జ్యోతి, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీలో చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న షర్మిల

తరిగొప్పుల: మండలకేంద్రానికి చెందిన పాము రఘు వైఎస్సార్‌టీపీ జిల్లా కోఆర్డినేటర్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ షర్మిల సమక్షంలో శుక్రవారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రఘుకు షర్మిల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషిచేస్తానని తెలిపారు. నాయకులు తలకొక్కుల రవి, బూరగోని శ్రీకాంత్, గుగ్గిళ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థాన భూమిలో నిర్మాణాలు చేయొద్దు



మాట్లాడుతున్న ఈఓ వంశీ

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక బస్టాండ్ సమీపాన ఉన్న శ్రీతిరుమలనాథస్వామి దేవస్థాన భూమిలో ప్రైవేట్ వ్యక్తులు ఎలాంటి నిర్మాణాలు చేయొద్దని దేవస్థాన ఈఓ చిందం వంశీ అన్నారు. స్థానిక బస్టాండ్ సమీపాన స్థలంలో కొందరు వ్యక్తులు ఇంటి నిర్మాణం కోసం శుక్రవారం ముగ్గు పోస్తుండగా సమాచారం తెలుసుకున్న దేవాలయ ఈఓ, సిబ్బంది అక్కడికి చేరుకుని పనులను అడ్డుకున్నారు. సదరు స్థలం సర్వే నంబర్ 641లో దేవస్థాన భూమిలో ఉందని, ఎలాంటి నిర్మాణాలు చేయొద్దని అడ్డుకున్నారు. ఈ క్రమంలో దేవస్థాన సిబ్బందికి, ప్రైవేట్ వ్యక్తులకు మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో ఈఓ స్పందిస్తూ అక్రమంగా ఎవ్వరు నిర్మాణాలు చేసినా సహించేది లేదని, చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. దేవస్థాన చైర్మన్ కుంభం కుమారస్వామి, సిబ్బంది విశాల్, శేఖర్, భజరంగ్‌దళ్ జిల్లా నాయకుడు గోనెల రమేష్, వీహెచ్‌పీ నాయకుడు సదానందచారి పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి



రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాతగా నిలిచిన ఎమ్మెల్యే రాజయ్యను రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచేలా ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని జిల్లా సర్పంచ్, జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్, బొల్లం అజయ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో రమేష్ అధ్యక్షతన జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. రఘునాథపల్లి మండలానికి అత్యధిక నిధులు మంజూరు చేసిన ఘనత ఎమ్మెల్యే రాజయ్యకే దక్కుతుందన్నారు. సర్పంచ్‌లు మంజుల, యాదగిరి, పద్మ, ఎంపీటీసీ దేవేందర్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని అప్పులమయం చేసిన కేంద్రం

జఫర్‌గఢ్: కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అప్పులమయం చేసిందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా బీజేపీ ప్రభుత్వం దేశాన్ని అప్పులమయం చేసిందన్నారు. బీజేపీ పాలనలో పేదలకు ఒరిగింది ఏమి లేదని తెలిపారు. ప్రజాధనాన్ని పూర్తిగా కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతుందన్నాని పేర్కొన్నారు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు ఏమాత్రం మేలు చేసే విధంగా లేదన్నారు. పార్టీ నాయకులు కాట సుధాకర్, నల్లతీగల శ్రీనివాస్, రాజు, సోమయ్య, ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

పాలకుర్తి: గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు అన్నారు. ఈ మేరకు పాదయాత్ర వాల్‌పోస్టర్‌ను నియోజకవర్గం పరిధిలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్కర్స్‌యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న, సమ్మయ్య, బత్తిని వెంకన్న, చిట్యాల సోమన్న, రాంచంద్రయ్య, ఏదునూరి మదార్, నాగయ్య, సంపత్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రఘునాథపల్లి: పెండింగ్ గొర్రెల యూనిట్ల పంపిణీలో గొర్రెలకు బదులు లబ్ధిదారుల ఖాతాల్లో నగదు బదిలీ చేయాలని గొర్రెలు, మేకల పెంపకం దారుల జిల్లా గౌరవ అధ్యక్షుడు కావటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సంఘం నాయకులతో కలిసి తహసీల్దార్ అన్వర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ పెంపకందారులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో సీఎం కేసీఆర్ ఘోరంగా విఫలమయ్యారన్నారు. గొర్రెల పంపిణీతో మధ్య దళారులు బాగుపడుతున్నారని, నగదు బదిలీతో పెంపకందారులు ఆర్థికాభివృద్ధి చెందుతారని తెలిపారు. గొర్రెలకు బదులు నగదు బదిలీ చేయకుంటే ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. మరాటి జంపయ్య, గద్ద రాజు, మాయ రాములు, గాజుల రాజు, మల్లయ్య పాల్గొన్నారు.

సన్మానం

జనగామ రూరల్: తమిళనాడులో ఆసియా వేదిక్ కల్చర్ ఆధ్వర్యాన ఇటీవల తను చేసిన లీగల్ సెల్ సేవా కార్యక్రమాలకు గాను జనగామకు చెందిన ఎడ్ల శ్రీనివాస్ డాక్టరేట్‌ను అందుకున్నాడు. కాగా, శుక్రవారం జనగామ కోర్టులో న్యాయవాద గుమాస్తాల సంఘం శ్రీనివాస్‌ను అభినందించి శాలువాతో సన్మానించింది. సంఘం జిల్లా అధ్యక్షుడు పోచయ్య, గుమస్తాలు ఖాజాపాషా, సంధాని, శ్రీనివాస్, బాలస్వామి, నామాల సిద్దులు, మధు, రమేష్, అశోక్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ సతీష్‌రెడ్డి

బచ్చన్నపేట: కొడవటూర్ త్రిలింగేశ్వరాలయం, పోచమ్మ దేవాలయాలకు దారి ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని పరిశీలించినట్లు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం గ్రామంలోని సిద్దుల గుట్ట సమీపంలో ఉన్న దుర్గామాత ఆలయం వెనుక భాగం నుంచి దారి కోసం గ్రామస్తులతో కలిసి స్థల పరిశీలన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మిన్నాలపురం కనుకయ్య, అశోక్, భాస్కర్, రాజమౌళి, వెంకటాచారి, రమేష్, సిద్దిమల్లు, కరుణాకర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

నవీన్ మిట్టల్‌నే ఎఫ్ఏసీగా కొనసాగించాలి



ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న లెక్చరర్లు

దేవరుప్పుల: నవీన్ మిట్టల్‌నే ఎఫ్ఏసీగా కొనసాగించాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు వినతిపత్రం అందించినట్లు 475 అసోసియేషన్ లెక్చరర్స్ జిల్లా అధ్యక్షుడు కె.భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా దేవరుప్పుల మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చర్లు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. అధ్యాపకులు చైతన్య, రాధిక, రహమున్నీసా, హరిత, రవి, భవాని, మహేష్, ఉదయ్, శ్రీనివాస్, సుమ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం



జనగామ రూరల్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చెపట్టే పనులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ హసీం అన్నారు. శుక్రవారం మండలంలోని అడవికేశవాపూర్‌లో ఉపాధి పనులను సర్పంచ్ బానోత్ జయరామ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీఓ భిక్షపతి, టీఏ అనిల్, కార్యదర్శి రాజు, ఎఫ్ఏ శ్రీలత పాల్గొన్నారు.

ఆలయ దారి ఆక్రమణ



వినయలతకు వినతిపత్రం ఇస్తున్న దళితులు

బచ్చన్నపేట: కొడవటూర్‌లో దళితుల ఆరాధ్యదైవమైన పోచమ్మ తల్లి ఆలయానికి వెళ్లే దారి ఆక్రమణకు గురైందని కుల పెద్దలు పాకాల చిరంజీవి, దేవయ్య, మల్లేష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆక్రమణకు గురైన దారి తిరిగి ఏర్పాటు చేయాలని మండల కేంద్రంలో తహసీల్దార్ వినయలతకు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం మాట్లాడుతూ సర్వే నంబర్ 8,9,10లో పోచమ్మ ఆలయం ఉందని, ఈ సర్వే నంబర్లకు బౌండరీలను ఏర్పాటు చేస్తే దారి కూడా అందులోనే ఉంటుందన్నారు. కాగా, తహసీల్దార్ త్వరలోనే బౌండరీలను ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామస్తులు సిద్దయ్య, మల్లేశం, విజయకుమార్, ఉప్పలయ్య, ఎల్లయ్య, బాబు, ధనలక్ష్మి, ఎల్లమ్మ, పోషమ్మ, మల్లమ్మ, కృష్ణ, అనిల్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

దేవరుప్పుల: మండలంలోని సీతారాంపురంలో లబ్ధిదారులకు శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ బస్వ సావిత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వరం లాంటివని అన్నారు. ఉపసర్పంచ్ యాకూబ్‌పాషా, బీఆర్‌ఎస్ నాయకులు బస్వ వెంకన్న, ఆవుల వీరన్న, గణేష్, రవి, సత్తయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ప్రమోషన్లు ఇవ్వాలి



జనగామ రూరల్: ప్రస్తుతం చేపట్టిన ఉపాధ్యాయుల ప్రమోషన్లలో భాషా, వ్యాయామ ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మయ్య కోరారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీఈఓ కె.రాముకు వినతిపత్రం అందజేశారు. అనంతరం లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రమోషన్లు పారదర్శకంగా చేపట్టాలని, మెరిట్ కం రోస్టర్ ప్రకారం తయారు చేయాలన్నారు. ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రాజు, డి శ్రీనివాస్, అశోక్, వజ్రయ్య, అంకుషావలి, రాజేందర్ పాల్గొన్నారు.

నియామకం



స్టేషన్‌ఘన్‌పూర్: బీఆర్‌ఎస్ పార్టీ ఘన్‌పూర్ నియోజకవర్గ ఎస్సీ విభాగం అధికార ప్రతినిధిగా మండలంలోని శివునిపల్లికి చెందిన గుర్రం యేసుబాబు నియామకమయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా యేసుబాబు మాట్లాడుతూ పదవితో తన బాధ్యత మరింతగా పెరిగిందని, ఎమ్మెల్యే ఆదేశాలు, సూచనల మేరకు పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేసేలా అహర్నిశలు కృషిచేస్తానన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే రాజయ్యకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్‌ఎస్ బీసీ సెల్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా సృజన్



రఘునాథపల్లి: మండలంలోని దాసన్నగూడెం గ్రామానికి చెందిన లొక్కుంట్ల సృజన్‌ను ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బీఆర్‌ఎస్ బీసీ సెల్ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియమించారు. ఈ మేరకు ఎమ్మెల్యే రాజయ్య శుక్రవారం సృజన్‌కు నియామకపు ప్రతిని అందజేశారు. ఈ సందర్భంగా సృజన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌ను మరింత బలోపేతం చేసేందుకు అవిశ్రాంతిగా కృషి చేస్తానన్నారు.

ఐఐటీ, నీట్ ఫౌండేషన్ కోర్సు ప్రారంభం

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్‌లో శుక్రవారం ఐఐటీ, నీట్ ఫౌండేషన్ కోర్సును కార్మెల్ ఎడ్యుకేషన్ సొసైటీ మాజీ ప్రెసిడెంట్ సిస్టర్ రాజ్‌లిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఐఐటీ, నీట్ ఫౌండేషన్ తరగతులు నిర్వహించేందుకు వరంగల్ నిట్‌లో ఎంటెక్ పూర్తి చేసిన ఐఐటీ కోచ్ ఆరిఫ్ అలీ మమ్మద్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పాఠశాల హెచ్ఎం సిస్టర్ లిజ్‌బెత్ జోస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుధ టెక్నో స్కూల్‌లో రెడ్ కలర్స్ డే

పాలకుర్తిటౌన్: మండల కేంద్రంలోని సుధ టెక్నో స్కూల్‌లో రెడ్ కలర్స్ డేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రెడ్ కలర్ దుస్తులను ధరించి పాఠశాలకు వచ్చి అకట్టుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాపాక విజయ్ మాట్లాడారు. ఉపాధ్యాయులు నిలిమ, శరత్, దిలీఫ్, శైలజ, శిరీష, చైతన్య, రజిత, సోని, రజని, సదాలక్ష్మి, సెంతిల్, విజయ, శిల్ప, సురేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నివాళులర్పిస్తున్న మంత్రి దయాకర్‌రావు



సంతాపం తెలుపుతున్న జెడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి

దేవరుప్పుల: మండలకేంద్రానికి చెందిన సర్పంచ్ ఈదునూరి రమాదేవి తల్లి సంకెపల్లి యశోదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సర్పంచ్‌తోపాటు ఆమె కుటుంబ సభ్యులను శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా యశోదమ్మ చిత్రపటానికి పూలుచల్లి నివాళులర్పించారు. సంకెపెల్లి సోమిరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, నర్సింహారెడ్డి, కూతురు రమాదేవి, నర్సింహారెడ్డి ఉన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్ కేంద్రానికి చెందిన మునిగెల శివకృష్ణ(33) గుండెపోటుతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు మాదాసు వెంకటేష్ శుక్రవారం వేర్వేరుగా పరామర్శించారు. ఘన్‌పూర్‌లో వారు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ప్రగాఢ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు. పరామర్శించిన వారిలో మునిగెల రాజు, మాజీ ఎంపీటీసీ ఉపేందర్, మత్స్యసొసైటీ చైర్మన్ వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీనివాస్, రాజు, రమేష్, విజయ్, రాములులతోపాటు తదితరులు ఉన్నారు.

సంతాపం



కర్నె రమేష్ (ఫైల్)

పాలకుర్తి టౌన్: సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ధర్మకర్త.. తొర్రూరు మండల కేంద్రానికి చెందిన కర్నె రమేష్ శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ, ఈఓ నందూరి రజనీకుమారి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. రమేష్ గురువారం ఇంట్లో పురుగుల మందు తాగడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ అస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సంతాపం తెలిపిన వారిలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, అర్చకులు, సిబ్బంది ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడికి..

చిల్పూరు: మండలంలోని పల్లగుట్టకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నాడు. కాగా, శుక్రవారం ఎమ్మెల్యే రాజయ్య చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావుతో కలిసి వెళ్లి ఆయనను పరామర్శించారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ



జఫర్‌గఢ్: మండలంలోని హిమ్మత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని సర్పంచ్ తాటికాయల అశోక్ గ్రామస్తులతో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయ్యమైన భోజనం అందుతుందా లేదా అనే విషయాన్ని తెలుసుకునేందుకు గ్రామస్తులతో కలసి తనిఖీ చేయడం జరిగిందన్నారు. మెను ప్రకారం భోజనం అందించేలా కృషి చేయాలని హెచ్ఎంలకు సూచించినట్లు పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఎస్ఎంసీ చైర్మన్ మంజుల, తాటికాయల స్వామి, రాజు పాల్గొన్నారు.